ఎత్తిపోతల పథకాలను పూర్తి చేస్తాం

- ఐదు లిఫ్టులు పూర్తయితే దేవరకొండ సస్యశ్యామలం
- దేవరకొండ, చందంపేట మండల సమావేశాల్లో ఎమ్మెల్యే బాలూనాయక్



చందంపేట : ప్రజాప్రతినిధుల సన్మానం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట/ దేవరకొండ రూరల్, జూలై 2 : దేవరకొండ నియోజకవర్గంలో పురోగతిలో ఉన్న ఎత్తిపోతల పథకాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. చందంపేట మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారంనిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ప్రత్యేక అధికారులు గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో తన స్వయంగా పాల్గొంటానని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం పదవీ కాలం ముగిసిన దేవరకొండ, చందంపేట ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీల పదవీ కాలం ముగియడంతో వారిని సన్మానించారు. ఆ తర్వాత సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. దేవరకొండ సమావేశంలో ఎంపీడీఓ సుదర్శన్, తాసీల్దార్ సంతోష్, ఎంపీపీ జాన్ యాదవ్, వైస్ఎంపీపీ చింతపల్లి సుభాష్, జడ్పీటీసీ అరుణాసురేశ్‌గౌడ్, మున్సిపల్‌చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, పల్లా నర్సింహా రెడ్డిపాల్గొన్నారు. చందంపేటలో ఎంపీపీ పార్వతీచందునాయక్ అధ్యక్షతన జరిగినసమావేశంలో జడ్పీటీసీ బుజ్జిలచ్చిరాంనాయక్, వైస్ ఎంపీపీ జాలె ప్రేమలత, పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి, ఎంపీడీఓ లక్ష్మి, తాసీల్దార్ శ్రీనివాస్, సిరాజ్‌ఖాన్, కోఆప్షన్ సాధిక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం

మాల్: : చింతపల్లి మండల కేంద్రంలో ప్రెస్ అసోసియేషన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. మండల కేంద్రంలో ప్రభుత్వ భూమిని సర్వేయర్ ద్వారా సేకరించి ఇండ్ల స్థలాను ఇస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండూరి భవాని పవన్‌కుమార్, జడ్పీటీసీ కంకణాల ప్రవీణావెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ యాచారపు యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరెకుల నాగభూషణం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, ప్రెస్ అసోసియేషన్ సభ్యులు అలీ, పరమేశ్వర్, రాధాకృష్ణ, గోవింద్ ప్రసాద్, బాబు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సమస్యలపై ప్రజా ఉద్యమాలు చేయాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, జూలై 2: ప్రజా సమస్యలపై బలమైన ప్రజా ఉద్యమాలు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. స్థానిక ఎస్‌వీ గార్డెన్‌లో మంగళవారం నియోజకవర్గ పార్టీ సభ్యుల రాజకీయ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాలు మారినా ప్రజల బతుకులు మారడం లేదని ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా సమస్యలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని కోరారు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తూ ప్రజల సంపదను కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో ఏపీ సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మిరియం వెంకటేశ్వర్లు, నాయకులు డబ్బికార్ మల్లేశ్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, పరశురాములు, వినోద్‌నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, రొండి శ్రీను, వరలక్ష్మి, చౌగాని సీతారాములు, గాదె పద్మ, గోవర్ధని, పగిడోజు రామ్మూర్తి, జటంగి సైదులు పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్ ర్యాంకర్‌కు చేయూత

కుంచం శివను సన్మానించి ఆర్థిక సాయం అందిస్తున్న చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

మిర్యాలగూడ, జూలై 2: మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన కుంచం శివ జేఈఈ అడ్వాన్స్‌లో ఆల్ ఇండియా 211వ ర్యాంక్‌తోపాటు ఓబీసీ కేటగిరిలో 24వ ర్యాంక్‌తో బాంబే ఐఐటీలో సీటు సాధించారు. దాంతో సీహెచ్ఆర్ ఫౌండేషన్ తరుపున, జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి శివను శాలువాతో సన్మానించి రూ.20వేలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేద విద్యార్థి శివకు బాంబే ఐఐటీలో సీటు సాధించడం గ్రామానికి గర్వకారణమన్నారు. కార్యక్రమంలో తడకమళ్ల పీఏసీఎస్ చైర్మన్ పాదూరి సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ దుండిగల యాదమ్మశ్రీనివాస్, గార్లపాటి సతీశ్‌రెడ్డి, సీహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు నాగేందర్, ఆంజనేయులు, అంజయ్య, రవి, ఎల్లయ్య, గోపి, శేఖర్‌రెడ్డి, పద్మాకర్‌రెడ్డి, ఉపేందర్, అశోక్, హనుమంతు, సత్యం, వెంకన్న, మట్టయ్య పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

మిర్యాలగూడ, జూలై 2: మండలంలోని రుద్రారం గ్రామ శివారులో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న సుమారు 30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. రూరల్ ఎస్ఐ నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొత్తగూడెం గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున పెట్రోలింగ్ చేస్తుండగా రుద్రారం గ్రామం నుంచి అద్దంకి – నార్కట్‌పల్లి రహదారిపై అశోక్ లే లాండ్ గూడ్స్ క్యారియర్ వాహనంలో సుమారు 30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా అడ్డుకోగా డ్రైవర్ వాహనాన్ని వదిలి పారిపోయాడన్నారు. అట్టి డ్రైవర్ గ్రామంలో కార్డుదారుల నుంచి బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఆంధ్రాకు వాహనంలో తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. పట్టుబడిన పీడీఎస్ బియ్యం వాహనాన్ని స్టేషన్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325755

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
మరిన్ని వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	తుంగతుర్తి : 9182777638

కాల్వ కాదు..రోడ్డే

జాలోనిగూడెం సమీపంలో రోడ్డుపై నిలిచిన నీరు

ఈ ఫొటోలో కనిపిస్తున్న నీళ్లను చూసి కాల్వ అనుకుంటే పొరబడ్డట్టే.. శాలిగౌరారం మండలంలో ప్రధాన రహదారి. శాలిగౌరారం నుంచి జాలోనిగూడెం, భైరవునిబండ, నార్కట్‌పల్లి మండలం అమ్మనబోలు గ్రామాలకు వెళ్లే రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో ఇటీవల కురుస్తున్న వర్షాలకు నీళ్లు నిలవడంతో కాల్వను తలపిస్తున్నది. అసలే ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు వద్ద ఈ నీరు నిల్వ ఉండడంతో వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రయాణ మార్గంలోని జాలోనిగూడెం సమీపంలో నిలిచిన ఈవర్షం నీటిని తొలగించి ప్రయాణం సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

-శాలిగౌరారం, జూలై 2

వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

- ఇన్‌చార్జి డీఎంహెచ్ఓ కల్యాణ్‌చక్రవర్తి

శాలిగౌరారంలో రికార్డులను పరిశీలిస్తున్న ఇన్‌చార్జి డీఎంహెచ్ఓ కల్యాణ్‌చక్రవర్తి

శాలిగౌరారం, జూలై 2 : వైద్య సిబ్బంది సమయ పాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డీఎంహెచ్ఓ కళ్యాణ్‌చక్రవర్తి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో ఎమ్మెల్యే మందుల సామేల్ పీహెచ్‌సీని సందర్శించి సిబ్బంది తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారని, అట్టి విషయంపై దవాఖానను సందర్శించినట్లు చెప్పారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. శాలిగౌరారం పీహెచ్‌సీలో విధులు నిర్వహించే సిబ్బందికి షిఫ్ట్ వైస్‌గా డ్యూటీలు చేయాలని ఆదేశించారు. వైద్యం కోసం వచ్చే ప్రజల పట్ల సిబ్బంది సానుకూలంగా స్పందించాలని అన్నారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, మండల వైద్యాధికారి శిల్ప ఉన్నారు.

పత్తిలో కలుపు నివారణ చర్యలు చేపట్టాలి : ఏఓ

బండపాలెంలో పత్తి రైతులకు సూచనలు ఇస్తున్న ఏఓ పురుషోత్తం

కేతేపల్లి, జూలై 2 : ప్రస్తుత సీజన్‌లో పత్తి సాగు చేస్తున్న రైతులు కలుపు నివారణలో జాగ్రత్తలు పాటించాలని ఏఓ బి.పురుషోత్తం సూచించారు. మండలంలోని బండపాలెం గ్రామంలో రైతుల పత్తి చేలను మంగళవారం ఆయన పరిశీలించి వారికి తగిన సూచనలు చేశారు.పత్తి మొక్కలు పెరిగి 20 నుంచి 30 రోజులు అవుతున్నందున చేనులో వెడల్పాటి ఆకులతో కలుపు మొక్కలు ఉండే అవకాశం ఉందన్నారు.కలుపు నివారణకు ఎకరాకు క్విజాలోఫాస్ ఈ–ఇథైల్ 400 ఎంఎల్‌ను 200 లీటర్ల నీటిలో కలపాలని, కలుపు తీవ్రత అధికంగా ఉన్నట్లయితే ఎకరాకు ఫ్లెరితాయోబ్యాక్ సోడియం 250 ఎంఎల్‌ను 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు.ఆయన వెంట రైతులు లింగయ్య, రూబెన్, శివ, సైదిరెడ్డి ఉన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు

నల్లగొండ సిటీ: కనగల్‌లో మాట్లాడుతున్న ఎస్ఐ రామకృష్ణ, పక్కన తాసీల్దార్ పద్మ

నల్లగొండ సిటీ, జూలై 2 : ప్రభుత్వ అనుమతులు లేకుండా కనగల్ మండలంలోని వివిధ వాగుల నుంచి ఎవరైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని తాసీల్దార్ పద్మ, ఎస్ఐ రామకృష్ణ హెచ్చరించారు. కనగల్ మండలంలోని పలు గ్రామాల ఇసుక ట్రాక్టర్ల యజమానులతో మంగళవారం సాండ్ పాలసీపై నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక , ఒండ్రుమట్టి అక్రమ రవాణా చేస్తే టాక్టర్‌ను సీజ్ చేయడంతో పాటు అట్టి యజమానులపై పీడీ యాక్టులు నమోదు చేస్తామన్నారు. సమావేశంలోఎంపీఓ సుమలత,ఆర్ఐ యాదగిరి ఇసుక ట్రాక్టర్ల యజమానులు ఉన్నారు.

వైభవంగా ఏకాదశి మహాయజ్ఞం

కట్టంగూర్: మహా యజ్ఞంలో పాల్గొన్న మహిళలు

కట్టంగూర్, జూలై 2 : మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ఏకాదశి పర్వదినోత్సవాన్ని పురష్కరించుకొని మంగళవారం మహా యజ్ఞం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ స్వామి, మూలవిరాట్‌కు, ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఉత్సవ విగ్రహాలు, శ్రీకనకదుర్గమ్మ అమ్మవారు, శివలింగంతో పాటు హనుమాన్ విగ్రహాలకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస శర్మ మాట్లాడుతూ ఆలయంలో రెండు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో రుద్రబట్ల జితేంద్ర శర్మ, రెడ్డిపల్లి సైదులు, బండారు అరుణ్, శ్రీరామ సతీశ్, ఉమాభారతి, కొత్త శోభ, మణేమ్మ, సంధ్య, నామ్మ, పద్మ, ఆండాలు, రూప, రాజ్యం, ఎల్లమ్మ, ఓరుగంటి రమేశ్ పాల్గొన్నారు.

వైద్య వృత్తి పవిత్రమైంది : ఐఎంఏ

డాక్టర్లను సన్మానిస్తున్న ఐఎంఏ ప్రతినిధులు

నీలగిరి, జూలై 2: సమాజంలో వైద్య వృత్తి పవిత్రమైందని ప్రజలకు సేవచేసే గొప్ప అవకాశామని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నీలగిరి బ్రాంచ్ అధ్యక్షురాలు డాక్టర్ జి.అనితారాణి అన్నారు. నేషనల్ డాక్టర్స్‌డే ను పురస్కరించుకుని నల్లగొండలోని ఎంఎన్ ఆర్ గార్డెన్స్‌లో సోమవారం రాత్రిని నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. డాక్టర్లు అంరూ కూడా ఒక మంచి మార్గంలో పయనించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేల్లా పనిచేయాలని కోరారు. అనంతరం డాక్టర్ ఏసీహెచ్ పుల్లారావు, డాక్టర్ గోపాల్‌రెడ్డి, డాక్టర్ వసంతకుమారి, డాక్టర్ పీవీఎన్ మూర్తిను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ రమేశ్, డాక్టర్ సింధూర 400మంది వైద్యులు పాల్గొన్నారు.

'కళలను పరిరక్షించుకోవాలి'

రామగిరి, జూలై 2: నాటి కళలను పరిరక్షించుకోవాలని ప్రముఖ కళాకారుడు పరమేశ్ అన్నారు. నల్లగొండ శ్రీరాంనగర్ కాలనీలో రెండు నెలలుగా మహిళలకు నేర్పిస్తున్న చెక్క భజన శిక్షణ మంగళవారం ముగిసింది. కాలనీకిచెందిన 28 మంది మహిళలు ఈ చెక్కభజన లో పాల్గొన్నారని వెల్లడించారు. ఈ శిక్షణలో మహిళా మోర్చా అధ్యక్షురాలు తారా సింగ్, పద్మ , మంజుల, స్వాతి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

ఎండబ్ల్యూసీ ఇంటీరియల్ వెబ్స్ షోరూమ్ ప్రారంభం

నల్లగొండ రూరల్,జూలై 2 : నల్లగొండ పట్టణంలో కొత్త ఏర్పాటు చేసిన ఎండబ్ల్యూసీ ఇంటిరియల్ వెబ్స్ షోరూమ్‌ను హైదరాబాద్ సమాచార పౌర సంబంధాల శాఖ సూపరింటెండెంట్ ఎండీ.ఖాజా మొయినొద్దిన్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్లో ఇంటీరియల్ వస్తువులకు మంచి ఆదరణ ఉందన్నారు. ఎండబ్ల్యూసీ ఇంటీరియల్ వెబ్స్ వారు నల్లగొండలో బ్రాంచ్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్లు ఎండీ ఖాజా ఫయాజుద్దిన్ , ఖాజా ఫసియోద్దీన్ పాల్గొన్నారు.

షోరూమ్‌ను ప్రారంభిస్తున్న ఖాజా మొయినొద్దిన్

మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయాలి

నిడమనూరు, జూలై 2 : వరంగల్ పట్టణంలో ఈ నెల 7 న తలపెట్టిన మాదిగల ఆత్మగౌరవ కవాతుకు మాదిగ యువతీ, యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ చిన్నమాదిగ పిలుపునిచ్చారు. మండలంలోని ముప్పారం గ్రామంలో మంగళవారం జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ స్థాపించి 30 ఏండ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఆత్మగౌరవ కవాతు కు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. మాదిగలలో 59 కులాలు రిజర్వేషన్ ఫలాలు అందుకునే సమయం అతి దగ్గర్లోనే ఉందన్నారు. సమావేశంలో ఆలంపల్లి శంకర్, గణేశ్, ఆలంపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కృష్ణ, ఆలంపల్లి సాయిలు, ముడి పరశురాములు తదితరులున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, జూలై 2 : విద్యుత్ లైన్ల మరమ్మతు కారణంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడీఈ నవీద్ అహ్మద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు దారుషాఫాకాలనీ, భారత్‌గ్యాస్, శంష్‌నగర్, గవర్నమెంట్ ఆస్పత్రితదితర ప్రాంతాల్లో సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

స్వాన్ ఆధ్వర్యంలో విద్యార్థుల టూర్

నార్కట్‌పల్లి, జూలై 2 :నార్కట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న స్టూడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ నార్కట్‌పల్లి(స్వాన్) సంస్థ పాఠశాల విద్యార్థులు టూర్‌కు తీసుకెళ్లారు. 50 మంది విద్యార్థులను స్వాన్ ప్రెసిడెంట్ సత్తిరెడ్డి ఆదేశాల మేరకు పాఠశాల హెడ్‌మాస్టర్లు ప్రముఖ పర్యావరణ సంస్థ కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ కేంద్ర బిందువు ఎర్త్ సెంటర్‌ని విజిట్ చేసి ప్రకృతిని అస్వాదించారు. కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ లీలా లక్ష్మారెడ్డి, దామెర ఉదయ్ కుమార్, శ్రవణ్, నవీన్, నర్సింహ, అంజిరెడ్డి, పాల్గొన్నారు.

పీహెచ్‌సీల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి :ఐద్వా

కట్టంగూర్/ నార్కట్‌పల్లి, జూలై 2 : పీహెచ్‌సీల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. మంగళవారం కట్టంగూర్, నార్కట్‌పల్లి పీహెచ్‌సీని ఐద్వా ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. అక్కడ అందుతున్న వైద్య సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీహెచ్‌సీలకు అన్ని రకాలు మందులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రాత్రి వాచ్‌మన్ అసలే లేరని తెలిపారు. నార్కట్‌పల్లిలో బాత్‌రూమ్‌లు కూడా లేవని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రెండో ఏఎన్ ఎంల పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. కార్యక్రమాల్లో సభ్యులు జిట్ట సరోజ, జా లె యాదమ్మ, సుకన్య, రుక్కమ్మ పాల్గొన్నారు.

విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలి : ఎంఈఓ

గురువారావుకు ఆర్డర్‌ను అందిస్తున్న లచ్చిరాం నాయక్

మర్రిగూడ, జూలై 2 : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఎంఈఓ గురువారావు సూచించారు. గట్టుప్పల మండలం తేరట్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో 11 ఏండ్లు పని చేసిన ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదావత్ లచ్చిరాం మండలంలోని దామెరభీమనపల్లి పాఠశాలకు బదిలీపై వచ్చారు. మంగళవారం ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ గురువారావుకు బదిలీ ఆర్డర్ కాపీని అందజేశారు. ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేసిన లచ్చిరాంకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు దక్కిందన్నారు.

చెత్త సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ ఆర్

డంపింగ్‌యార్డులో మున్సిపల్ సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి.

మిర్యాలగూడ, జూలై 2 : చెత్త సేకరణలో మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో చెత్తను సేకరించే వాహనాలు వీధుల్లోకి రావడం లేదని ప్రజలు ఫిర్యాదులు చేయడంతో ఎమ్మెల్యే పట్టణంలోని డంపింగ్ యార్డును సందర్శించారు. చెత్త సేకరించే వాహనాల రిజిస్టర్‌ను పరిశీలించి మట్లాడారు. చెత్త సేకరించే ప్రతి వాహనం రీడింగ్ ప్రతి రోజు రిజిస్టర్‌లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. సిబ్బంది నిజాయితీగా పనిచేసి ప్రజల మన్ననలను పొందాలన్నారు. డంపింగ్‌యార్డులోకి వచ్చే వాహనాల దారి సరిగ్గా లేదని డోజర్లతో చెత్తను సరిచేసి వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

- మునుగోడు మండల సమావేశంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

మునుగోడు: మండల సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

మునుగోడు,జూలై 2 : మునుగోడు మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలో ప్రతి గ్రామంలో బెల్టుషాపులను ఎత్తివేయాలని అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్‌శాఖ అధికారులను కోరారు. అనంతరం డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డిని, పదవీకాలం ముగుస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ,ఎంపీటీసీలను అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ స్వరూపారాణి, వైస్ ఎంపీపీ అనంత వీణా, ఎంపీడీఓ కె.పూజ, ఎంపీఓ స్వరూపారాణి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సాగులో ఉనన భూములకే రైతుబంధు ఇవ్వాలి

దామరచర్ల : సమావేశంలో పాల్గొన్న చైర్మన్ నారాయణరెడ్డి, జడ్పీటీసీ లలిత

- మహాజన సమావేశంలో రైతుల అభిప్రాయం

మునుగోడు, జూలై 2 : సాగు చేసే భూములకే రైతు బంధు వర్తింప చేయాలని పలువురు రైతులు అభివప్రాయం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో మంగళవారం డీసీసీబీ చైర్మన్ కుం భం శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక మహాజన సమావేశం నిర్వహించారు.ఈ సం దర్భంగా రైతులు వారి అభిప్రాయాలు, సూచనలు తెలిపారు. సాగు చేసే భూములకే రైతు బంధు వర్తిచేలా చేయాలని రైతులు డిమాండ్ చేశారు.10 ఎకరాల వరకు కలిగిన రైతులకు రైతుంధు ఇవ్వాలి కోరారు. సమావేశంలో ఏడీఏ ఎల్లయ్య, డిప్యూటీ రిజిస్ట్రార్ గోలి శ్రీనివాస్,విజయ్‌కృష్ణ నర్సింహ, ఏఈఓలు పాల్గొన్నారు.

- దామరచర్ల : రైతులకు రైతు భరోసాతో పాటుగా పంట రుణాల పరిమితి పెంచి పంటల భీమా అమలు చేయాలనీ పలువురు రైతులు సూచించారు. స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ నారాయణరెడ్డి ఆధ్యక్షతన మంగళవారం ప్రత్యేక మహాజన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు అనిపిరెడ్డి సైదిరెడ్డి, పగిడి కొండలు మాట్లాడుతూ రైతుభరోసా పదికరాల వరకు పరిమితి ఉండాలని, దీనితో పాటుగా రైతులకు పంట రుణాల పరిమితి పెంచాలన్నారు. అనంతరం చైర్మన్ నారాయణరెడ్డి మాట్లాడుతూ పదికరాల రైతులకు రైతు భరోసా కల్పించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఆంగోతు లలిత, ఏఓ కల్యాణ చక్రవర్తి, ఏఈఓలు పాల్గొన్నారు.
- చందంపేట : మండలంలోని చిత్రియాల సొసైటీ